RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి76 పేజీలు 04 శనివారం30 ఆగస్టు 2025



## చేయూత పింఛన్ల పంపిణీలో సాంకేతిక విప్లవం..

మన సాక్షి గొంతుక డెస్క్ కొత్త సాంకేతిక పరిష్కారం వల్ల పింఛన్ దారుల ధృవీకరణ సమయం మూడు సెకన్లకు తగ్గి, పింఛన్లు వేగంగా పంపిణీ అవుతాయి. దీంతో లబ్ధిదారులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వెంటనే తమ పింఛన్లు అందుకుంటారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, వృద్ధులు, వేలిముద్రలు చెరిగిన వారు వంటి వారికి ముఖ గుర్తింపు యాప్ ఎంతో మేలు చేస్తోంది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఈ పథకం డిజిటల్ రూపాంతరం పొందడం ద్వారా పింఛన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, వేగం పెరిగి పింఛన్ దారులకు సత్వర సేవలు అందుతాయని మంత్రి సీతక్క ప్రకటించారు. పించన్దారుల సమస్యల దృష్టిలో పెట్టుకొని ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రి సీతక్క తెలిపారు.



## బుల్లెట్ ట్రైన్ వచ్చేస్తోంది

మన సాక్షి గొంతుక డెస్క్ రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా మరో బుల్లెట్ ట్రైన్ దూసుకెళ్లేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ రాజధాని అమరావతి మీదుగా ఈ బుల్లెట్ ట్రైన్ పరుగులు పెట్టనుంది. ఇందుకోసం హైదరాబాద్ చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ ట్రైన్ కారిడార్ నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఎలైన్మెంట్ కు ప్రాథమిక ఆమోదం లభించింది.రెండు కారిడార్లలోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల కామన్‌గా ఉండనుంది. ఆ తరువాత నుంచి చెన్నై, బెంగళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి.హైదరాబాద్ %-% చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 744.5 కిలోమీటర్లు ఎలైన్మెంట్ ను ప్రాథమికంగా ఖరారు చేశారు.



## సీఎం సహాయ నిధికి సందీప్ రెడ్డి విరాళం

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డిని సందీప్‌రెడ్డి వంగాతో పాటు తన సోదరుడు ప్రణయ్ రెడ్డి కలుసుకున్నారు. భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున సీఎం సహాయక నిధికి రూ.10 లక్షల విరాళాన్ని అందించారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు

## 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. జూన్, జూలై నెలల్లో రైతులు పంటలు సాగు చేయగా.. అవి ఇంకా నిలదొక్కుకోకముందే వానలు, వరదలకు కొట్టుకుపోతున్నాయి. ఇప్పటివరకు 13 జిల్లాల పరిధిలో సుమారు 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఒక్క కామారెడ్డి జిల్లాలోనే ఏకంగా 93,925 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.



## డబుల్ డెక్కర్ బస్సులు ప్రారంభించిన సీఎం



మన సాక్షి గొంతుక డెస్క్ విశాఖలో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు మొత్తం 16 కి.మీ మేర పర్యాటక బస్సులు తిరగనున్నాయి

## కేసీఆర్ ప్రభుత్వంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారనిమాజీ మంత్రి కే.తారకరామారావు విమర్శించారు. కాగ్ నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని గుర్తుచేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు

# అధికారం కోసం ఓట్లు రద్దు చేస్తారు

# - నోట్లు రద్దు చేస్తారు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 29 అధికార దాహంతో నోట్ల రద్దు చేస్తారని అలాగే ఓట్లు కూడా రద్దు చేస్తారని ప్రజలే జాగరూకత వహించి చైతన్యవంతులై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు . శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఐ ప్రజాసంఘాల ముఖ్యులతో కలిసి మాట్లాడుతూ.... త్వరలో జరగబోయే వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో ఓటమి భయంతో ఓట్ల జాబితాలను తారుమారు చేశారని, బిఆర్ అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును లాక్కోవటానికి కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం విఫల యత్నం చేస్తుందని, ఓటర్ల జాబితా నుండి ఓటర్ల పేర్లను తొలగించే లక్ష్యంతో సర్వేలు నిర్వహించడానికి బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా ఒక్కొక్క రాష్ట్రానికి 500 పైగా బృందాలను పంపించిందని బ్రతికున్న వారి ఓట్లు కూడా చనిపోయినట్టుగా చూపించి తీసివేశారని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్క ఇంట్లోనే 650 ఓట్లకు పైగా బిజెపికి చెందిన వారు ఓట్ల పేర్లు నమోదు చేసుకోడానికి చూస్తుంటే ఓట్ల చోరీ ప్రయత్నం ఎంత భయంకరంగా ఉందొ అర్థం అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగం లోని 324 వ అధికరణ ప్రకారం దేశంలో స్వేచ్ఛగా, సజావుగా, న్యాయబద్ధంగా ఎన్నికల నిర్వహించేందుకు ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం ప్రధాన కర్తవ్యమని కానీ నేడు కేంద్ర ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కై ఓటర్ల జాబితాలను సిద్ధం చేసిందని దేశంలో ఉన్న ఓటర్ల అందరి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘాలనిదేనని ఆయన అన్నారు.

ముఖ్యంగా బీహార్ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా లౌకిక ఓట్లను చీల్చడం ద్వారా అక్కడ బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిందని ముస్లింలకు బద్ధ శత్రువులుగా చెప్పుకుంటున్న బిజెపి వారు ఆ ఎన్నికల్లో ఎంఐఎం నేతతో కుమ్మక్కై అక్కడ ఎంఐఎం అభ్యర్థులను నిలబెట్టి లౌకిక ఓటర్లు చీల్చారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మరొక కుతంత్రానికి తెరలేపి బిజెపి వ్యతిరేక ఓట్లను తీసివేస్తున్నారని తద్వారా అడ్డదారిలో, దొడ్డిదారిలో అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపి యొక్క నిజ స్వరూపాన్ని ప్రజలంతా గమనించాలని ఈ మధ్యకాలంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తరచూ రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటిస్తున్నారని ఆ శుభ ఘడియ త్వరలోనే రాబోతుందని ఆయన ఎద్దేవా చేశారు.ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య కోటిరెడ్డి ఎస్ కే మహబూబ్ ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.27 వ డివిజన్ లో రెండు కోట్ల 60 లక్షల (టి యు ఎఫ్ ఐ డి.సి )నిధులతో ( మనచైతన్య మానసిక వికాలుంగుల కేంద్రం వెనుకాల ( ఒక్క ఎకరం లో హెూల్ సెల్ ఫ్రూట్స్ 62 శెటర్లతో నిర్మాణ చేయుటకు మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సాయంతో అభివృద్ధి పనులు 300 కోట్ల రూపాయలతో రామగుండం నియోజవర్గంలో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ త్రాగునీరు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందిరామగుండంలో వన్ ఇంటు 800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం ఎం ఎస్ రాజ్ ఠాకూర్ లబ్ధిదారులకు 4,687 కొత్త తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దాదాపు ఏడు కోట్ల 50 లక్షలు ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది ప్రజా ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వారిలో రేవంత్ రెడ్డి ఇస్తున్నారుఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళ్తున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డిగారు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అదే విధంగా చేస్తున్న, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు బొంతల రాజేష్ మహంకాళి స్వామి శ్రీనివాస్ పెద్దెల్లి ప్రకాష్ వివిధ విభగల అధ్యక్షులు సోషల్ మీడియా డివిజన్ ప్రజలు తదితరులు ఉన్నారు

# గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.ఆసుపత్రి వర్గాలకు ఒక్కసారిగా దడ పుట్టించిన అన్ని విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా దడుల్ అనిపించింది. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. వివిధ విభాగాలలో ఉన్న పేషంట్లను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యం ఏ విధంగా అందుతుందని పర్యవేక్షించారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా చెమటలు కక్కుకున్నాయి. ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు వెంటనే ఎమ్మెల్యేను కలిసి అన్ని విభాగాలను చూపించారు. ఆస్పత్రి లో ఉన్న పరిస్థితులను ఎమ్మెల్యే కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి వైద్యపరంగా ఇబ్బందులు ఉండకూడదని ఖరాఖండిగా వైద్యులకు సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించాలని వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఆసుపత్రి భవన నిర్మాణాలను పరిశీలించారు. పూర్తి నాణ్యతతో నిర్మాణపు పనులు జరగాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరిగిన... లోపాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి. బొంతల రాజేష్. పాతిపల్లి ఎల్లయ్య. ముస్తఫా శ్రీనివాస్. గట్ల రమేష్. సాంబమూర్తి.వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.



## వినాయక మండపంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన

# కుంకుమ పూజ

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని.మార్కండేయ కాలనీ.కర్యక్రమంలో. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొని, గణనాథుని ఆశీర్వాదంతో ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు నెలకొనాలని ప్రార్థించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో ఎంతో విశిష్టంగా సాగింది.గ్రామస్థులు మరియు కాలనీ మహిళలు మనాలి ఠాకూర్ ఘనంగా ఆహ్వానించి, వారి సాన్నిధ్యం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. సమాజం అభివృద్ధి, మహిళల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని మనాలి ఠాకూర్ పేర్కొన్నారు.

# గణేష్ ఉత్సవాలలో వెల్లు విరిసిన మతసామరస్యం





మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండల పరిధిలోని నాగులవంచ బస్టాండ్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసినారు .ఏర్పాటు కార్యక్రమంలో హిందువులతోపాటు పలువురు ముస్లిం యువకులు విగ్రహం ఏర్పాట్లలో ముందంజలో ఉన్నారు. వేరే మతస్థులైనప్పటికీ దాతల దగ్గర ఆర్థిక సహాయం నుంచి వేదిక ఏర్పాట్లు కార్యక్రమాల నిర్వహణలో ముందుండి హిందు సోదరులతో కలిసి చక్కగా ఏర్పాట్లు చేస్తున్నారు.వీరి యొక్క ఐక్యతను గురించి పలువురు గ్రామస్తులు హిందూ,ముస్లిం భాయ్ భాయ్ అంటూ చలోక్తులు విసురుకుంటున్నారు.పులిహోరతోపాటు చక్కటి అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో హిందూ,ముస్లిం యూత్ సభ్యులతో పాటు విగ్రహ దాత లడ్డు దాతలు,టెంటు దాతలు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ,రిపోర్టర్ జొన్నలగడ్డ మల్లేశ్వరి,బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉన్న పెద్దలు,నిర్వాహకులుఅయినాల గోవిందరావు, బెంగళూరు బేకరీ ఎస్ ఏ రక్షిత్,మంద నిఖిలేష్,పేర బోయిన సతీష్,ఎస్ కే నాగుల మేర,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,జొన్నలగడ్డ సాయి,కంచర్ల పూర్ణచంద్రరావు,బిళ్ళ కంటి గోపి,దుగ్యాల బసవయ్య,బిళ్ళ కంటి వంశీ, వినోద్,కామిశెట్టి కోటి,ఆళ్ల గోపి,అన్నవరపు వెంకటేష్,మేకల నవీన్ ఎస్కే అన్వర్,గంధం వంశీ,పేర బోయిన మహేష్,వడ్డెబోయిన వీరబాబు,కందిమల్ల మహేష్,కాసాని బాల కుమార్, మంద జగన్,ఎస్కే మీద్,ఎస్.కె చిన్న మేర,ఎస్.కె అమీద్,ఎస్.కె అకీమ్,రాజస్థాన్ జోగారావు,కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుని

## కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి.

మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్

చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్లో ఉన్నటువంటి సమస్యలుపై రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుని తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసులో కలిసి మెమోరడం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లో ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు,మంచినీటి సదుపాయాలు,విద్యుత్తు లైట్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమస్యలపై వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.వారు కూడా వెంటనే సానుకూలంగా స్పందించి రైల్వే వారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపితో పాటు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సోమగాని ఎల్లారావు గౌడ్,అమరనేని విజయ్,సిహెచ్ నాగులు,పరుశురాము తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి, నందిని విక్రమార్కల కుమారుడు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జిలు చేబ్రోలు వెంకటేశ్వర్లు,యర్రంశెట్టి సుబ్బారావు,యువనేత బిపి నాయక్ మారుపల్లి ప్రేమ్ కుమార్,మాజీ సర్పంచ్ సైదా నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్,సెల్స్ అధ్యక్షులు,వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి...


ఖిల్లా ఘన్పూర్ మండల్ ఆగస్టు29(మనస్సాక్షి గొంతుక:) పెబ్బేరు మండలం తోమాల పల్లి గ్రామానికి చెందిన బెక్కరి హారిక భరత్ కుమార్ రెడ్డి దంపతుల కుమారుడు జయదీప్ రెడ్డి పుట్టినరోజు కూతురు బారసాల ఫంక్షన్ కు హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు చిన్నారిని ఆశీర్వదించి అక్షితలు వేసి దీవించారు మంత్రిగారి వెంట మండల అధ్యక్షుడు వనం రాములు సత్య రెడ్డి వడ్డే ఈశ్వర్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి పెబ్బేరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామి ఎద్దుల సాయినాథ్ ఎల్లారెడ్డి ఎల్లయ్య ధర్మారెడ్డి వీరస్వామి సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్ మధు అఖిల్ ఎల్ల స్వామి గోవింద్ మూర్తి తదితరులు పాల్గొన్నారు..

## భక్తులకు అన్నదానం.. మహా దానం..!




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి): గణేష్ యూత్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం శంకరపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం, జూలకంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదాతలను స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అన్నదానంలో సుమారు 3000 మంది భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ ఉన్నారు.

## చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగంపై సూర్యకిరణాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దపు శ్రీరాముడు ప్రతిష్టించిన పురాతన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగంపై శుక్రవారం ఉదయం సూర్య కిరణాలు పడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివలింగం పై సూర్య కిరణాలు పడటం చాలా అరుదు అని ఆలయ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

# మాతృభాష మాధుర్యం తెలుగు జ్యోతి ఎప్పటికీ మసకరాదు




షాద్ నగర్, ఆగస్టు 29(ప్రజా గొంతుక)"తెలుగు అంటే జీవన శ్వాస.. తెలుగు అంటే సాంప్రదాయాల సౌరభం.. మాతృభాష అనేది మన సంస్కృతి మూలస్వరూపం" అని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పద్యాల కంఠస్థ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. సభలో తెలుగు మాధుర్యం ప్రతిధ్వనిస్తూ వాతావరణం ఆనందభరితంగా మారింది. తెలుగు భాషకు ప్రాణం పోయాలి %-% వంశీకృష్ణకార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ "తెలుగు భాష తియ్యదనం అనంతం. మన తరం విద్యార్థులు తేటతెలుగును పరిరక్షించే బాధ్యత తీసుకోవాలి. మాతృభాషను కాపాడితేనేసమాజం సజీవంగా నిలుస్తుంది" అన్నారు. భాషలోనే మన భవిష్యత్తు %-%ప్రధానోపాధ్యాయురాలుప్రధానోపాధ్యాయురాలు సంయుక్త మాట్లాడుతూ %-% "భాష లేకుండా మనిషి నిలవడు. తెలుగు భాషలోని పద్యాలు, కవితలు మన జీవన విలువలను ప్రతిబింబిస్తాయి. ప్రతి విద్యార్థి తెలుగు సాహిత్యాన్ని చదివి తెలుసుకోవాలి" అని పిలుపునిచ్చారు. పద్యాలతో మోగిన మాధుర్యంతెలుగు పండితులు మందుముల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు పద్యాలను కంఠస్థం చేసి వినిపించగా సభలో చప్పట్ల వర్షం కురిసింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రవీందర్, మమత, నరేందర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

# గోల్కొండ సింహం పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

## బహుజనులగర్వకారణంవీరత్వం తరతరాలకు స్ఫూర్తి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





మన సాక్షి గొంతుక/శంషాబాద్శంషాబాద్ మండలం ననాజ్‌పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల గౌడ సంఘం, ననాజ్‌పూర్ గ్రామ గౌడ సంఘం ప్రతినిధులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తరువాత సభలో మాట్లాడుతూ ప్రకాష్ గౌడ్"పాపన్న గౌడ్ నిరుపేద కుటుంబంలో పుట్టి బహుజనుల ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గోల్కొండ కోటను ఏలిన మహా వీరుడు, సామాజిక సమానత్వానికి ప్రతీక. పాపన్న గౌడ్ వీరత్వం నేటి తరానికి స్ఫూర్తి" అని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకుడు కే. చంద్రరెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు ఇస్తారీ, రమేష్ యాదవ్, జగన్ గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, రామ్ గోపాల్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ననాజ్‌పూర్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ అన్నారు శుక్రవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మండల మహాసభకు ముఖ్యఅతిథిగా దాసగాని సుమ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు అంతేకాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఎన్నిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్సు కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య ను బలోపేతం చ్చేలని బచ్చన్న పేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలిమండల కేంద్రం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్య రంగా సమస్యలు పరిష్కరించక పోతే విద్యార్థుల పక్షణ ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నూతన మండల కమిటిని ఎన్నుకున్నారుకార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు యాకన్నా రాథోడ్, జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య, మండల నాయకులు మురళి కృష్ణ, అరవింద్,రాకేష్, సాగర్, అరవింద్, నివేదిక, పూజిత,ఆనంద్,అఖిల్,శ్రీధర్,సాయి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేటమండలంలోని, బండనాగారం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మరణించిన మానేపల్లి భూదవ్వ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, యాభై కిలోల బియ్యన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటానని, ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమని తెలియజేశారు. రానున్న రోజుల్లో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరేళ్ళ భాస్కర్,జంగిలి స్వామి,ఆముదల సుధాకర్ రెడ్డి,ఎల్లా చంద్రారెడ్డి ఇజ్జగిరి కరుణాకర్,ఇజ్జగిరి నరేష్, సావదు లక్ష్మారెడ్డి,మానేపల్లి దేవయ్య, యాదయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, భూమయ్య, బలరాం, రాములు,నర్సింహులు, ప్రభాకర్, కుంచం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కర్రె సిద్ధవ్వ అనారోగ్యంతో సిద్దిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చేరేగా విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను 5000 ఐదు వేల రూపాయలు,ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు సామాజిక సేవకర్త కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించినందుకు గాను కుటుంబ సభ్యులు శివకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని జనగా మఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి నీలిమ ఆస్పత్రిలో వైద్యం అందించుటకు కూడా సహకరిస్తానని కుటుంబ సభ్యులకు తెలియజేశారు అతనితో పాటు బడకోల్ శ్రీనివాసరెడ్డి సంజీవరెడ్డి ఇటికాల అభినయ్ తదితరులు ఉన్నారు.

# కేంద్రం వివక్ష వల్లే ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడింది



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో...శుక్రవారం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ మాట్లాడుతకేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరుయా దిగుమతి కాలేదు . రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైఫ్యలం చేందిదని, దీనిని అవకాశంగా తీసుకుని బిఅర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా. రైతులను రెచ్చగొట్టేలా బిజేపితో కుమ్మకై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఅర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగింది. ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఆర్ఎఫ్ సిఎల్ రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (రామగుండము ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఅర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు.గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామి ఏమైంది. గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గేరావు చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు సబితా ఇంద్రారెడ్డి మరిచినట్టున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు.



# తెలంగాణ బీసీ ప్రజా సంఘం మండల అధ్యక్షులుగా ఉడుత రాజేందర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 29 హైదరాబాద్ తెలంగాణ బీసీ ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నగరంలోని ఓ సీటీ లో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఆత్మకూరు మండల అధ్యక్షులు గా ఉడత రాజేందర్ ని నియమించిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం వరంగల్ నగర యూత్ అధ్యక్షులు రవి సాగర్ పాల్గొన్నారు బీసీల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ మండలాధ్యక్షుడు ఉడుత రాజేందర్ తెలిపారు.

# తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి?



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కొరకు కొనుగోలు చేసిన ట్రాక్టర్ 9 కిస్తీలు బకాయి ఉన్నందున గ్రామపంచాయతీ ట్రాక్టర్ కొనుగోలుకు ఆనాటి గ్రామ ఉపసర్పంచ్ చేబ్రోలు రాజేశ్వరి సన్న కారు కౌలు రైతు తాను ఆనాడు గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు గ్యారెంటీసైన్ చేశారు.గ్రామపంచాయతీ పాలకమండలిలో ఉన్నంతకాలం కిస్తీలు పెండింగ్లో లేకుండా సకాలంలో చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలకమండలి పరిపాలన రద్దుచేసి ప్రత్యేక అధికారులను నియమించి నేటికీ 19 నెలలుగా పరిపాలన సాగిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల గత తొమ్మిది నెలలుగా కిస్తీలు చెల్లించడం లేదు. మండలంలో ఒక్క తొండల గోపారం మాత్రమే కాదు అనేక గ్రామాల పంచాయతీలలో ఇదే పరిస్థితి నెలకొంది.తొండల గోపారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ (మాజీ) చేబ్రోలు రాజేశ్వరి వ్యక్తిగత ఎకౌంటును మధిర ఎస్బిఐ బ్రాంచ్ నందు హెూల్డ్ లో పెట్టడం జరిగింది. ఇట్టి విషయమే విచారించగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ తాలూకా కిస్తీలు చెల్లించనందువలన మీ అకౌంట్ హెూల్డ్లో పెట్టడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రామపంచాయతీ నిధుల నుండి కిస్తీలు చెల్లించే బాధ్యత గ్రామ పరిపాలన అధికారి మరియు ఇన్చార్జ్ అధికారుల బాధ్యత అవుతుంది.తమ పదవీకాలం ముగిసిందని తమ ఎకౌంట్లో ఉన్న డబ్బులు పిల్లలు చదువు కోసం అత్యవసర అవసరాల కోసం నిర్దేశించుకున్న డబ్బులను హెూల్డ్ నుండి తొలగించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారుఅయినా సదరు మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ మీ ఆధార్ కార్డుపై ఎన్ని ఎకౌంట్ ఉంటే అన్ని అకౌంట్లను హెూల్డ్లో పెడతాము అని బెదిరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో మాకు సంబంధం లేదు.నిధులు వస్తాయో రావో మాకు తెలియదు మీరు కనీసం రెండు కిస్తీలు చెల్లించండి అప్పుడు మీ ఎకౌంటును ఓల్డ్ నుండి తొలగిస్తాము అని బదులు చెప్పారు.ఇట్టి విషయమై చేబ్రోలు రాజ్యలక్ష్మి గ్రామపంచాయతీ అధికారులను మండల పరిషత్ అధికారులను సంప్రదించగా కిస్తీలు చెల్లించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ ఇదేనని రాజ్యలక్ష్మి ఎకౌంటును హెూల్డ్ నుండి తొలగించాలని అధికారులు విజ్ఞప్తి చేసిన సదరు బ్యాంకు ఉద్యోగులు కనికరించలేదు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడంలో విఫలం కావడం, గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం, మండలంలో జిల్లాలో ఏ బ్యాంకు లోను ఇలా ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెట్టిన దాఖ్కలాలు లేకపోయినప్పటికీ ప్రత్యేకించి వీరిని ఎందుకు ఇలా వేధిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు గ్రామ అభివృద్ధి కోసం సహకరించే వారికి శాపంగా మారింది.మానవీయ దృక్పథం లేకుండా వాస్తవాలను గ్రహించకుండా తమ అధికారాలు అడ్డం పెట్టుకొని సాధారణ ప్రజలను వేధించే అధికారులకు మంచి అవకాశంగా పరిస్థితులు మారాయని అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మండల సైదులు మాట్లాడుతూ వెంటనే రాజ్యలక్ష్మి ఎకౌంటును హెూల్డ్ నుండి తొలగించాలని గ్రామపంచాయతీ నుండి చెల్లించాల్సిన కిస్తీలను పంచాయతీ అధికారులు చెల్లించాలని గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం కాకపోతే చేబ్రోలు రాజ్యలక్ష్మి కుటుంబానికి అండగా సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పార్టీ నాయకులు ఎలిజాల గోపి మరియు ఇతరులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు.



# విఘ్నేశుడు ప్రజలను చల్లగా చూడాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లాబచ్చన్నపేట మండల కేంద్రంలోని రెడ్డి స్టేట్ లో గణేశుడికి కాలనీ మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మండపం వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో అందరూ చల్లగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుని మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పాతూరి మంజుల, పడిగెల జయమ్మ, పాతూరి లలిత, పడిగెల రాజవ్వ, పాతూరి కవిత, పడిగెల మేఘమాల ,పాతూరి మాధురిరెడ్డి, పాతూరి సప్నారెడ్డి ,శ్వేతా రెడ్డి పడిగెల,రమ్య రెడ్డి, కీర్తి ప్రియా రెడ్డి, పదిగేల యువిక్ష రెడ్డి, అన్నపూర్ణ . తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సాయంతో నిడదవెల్లి పాఠశాలలో కొత్త టాయిలెట్లు



షాద్నగర్, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక)కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యకు పరిష్కారం దొరికింది. విద్యార్థుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో నూతన టాయిలెట్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో భూమిపూజ చేసి పనులు ప్రారంభించగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యపై వెంటనే స్పందించి నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.నిడదవెల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా, సరిపడా టాయిలెట్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ ముందడుగు వేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, నిడదవెల్లి మాజీ సర్పంచులు బడుక వెంకటయ్య, జంగయ్య, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పోమాల్పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య, నాయకులు నాగిళ్ల వెంకట్, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు నాగరాజు, కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అనిత, నిడదవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాపతి పాల్గొన్నారు.అలాగే మాజీ వార్డ్ సభ్యులు బండ నిరంజన్, ఫైజాన్ ఖాన్, సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మ, విక్య నాయక్, రమేష్ నాయక్, చందు నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, బద్రి నాయక్, ఇతర గ్రామ పెద్దలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్థానికులు మాట్లాడుతూ‘విద్యార్థుల కోసం సదుపాయాలు కల్పించే పనిలో ఎల్లప్పుడూ ముందుంటున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమైనవి” అని అభిప్రాయపడ్డారు.

# బకాయి వేతనాలు చెల్లించాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక ఆగస్టు 29 హైదరాబాద్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఉప్పలయ్య అధ్యక్షతన ఏకశిలా పార్కు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ ఎం విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య.సిఐటియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ బషీర్ అహ్మద్,జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ హాజరైయ్యారు,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు నిత్యం ప్రతినిత్యం పారిశుధ్యం మంచినీటి సరఫరా విద్యుత్ నిర్వహణ ట్రాక్టర్ నిర్వహణ హరితహారం వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు తదితర ప్రభుత్వ పథకాలలో పనులను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యం కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారు 2019లో మల్టీపర్పస్ వర్కర్ విధానం వచ్చిన తర్వాత అందరూ అనేక పనులు చేయాలనే నిబంధన వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయి విద్యుత్ నిర్వహణ ట్రాక్టర్ నిర్వహణలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని,ప్రతి నెల వేతనాలు రాని దుస్థితి ఉందని.స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తానని ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలలు కేటాయిస్తామని ప్రతి సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానని మాట ఇచ్చి ఒక్క సంవత్సరం దాటిన ఇది కూడా అమలు గాని పరిస్థితి ఉంది,ఇప్పటివరకు పోరాటాలు చేస్తే తప్ప వేతనాలు వచ్చే పరిస్థితి ఉంది కానీ జిల్లావ్యాప్తంగా గత మూడు నెలలుగా వేతనాలు బకాయి పడ్డాయని. వేతనాల రాక పంచాయతీ కార్మికులు అప్పుల పాలవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని పంచాయతీ సిబ్బందికి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలి అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలి పంచాయతీ సిబ్బంది ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ రూ,5 లక్షలు కాక రూ,15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని ఆన్లైన్లో నమోదు గాని వారి పేర్లను నమోదు చేయాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాల కేటాయించాలని, అనారోగ్యంగా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని,మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ,1 వెయ్యి కాకుండా రూ,2 వేలు ఇవ్వాలని,పండుగల సందర్భంగా పనిచేసే కార్మికులు ప్రమాదంలో మరణించిన కార్మికులను రూ,20 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని, కోరుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పై డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు గోపి,పుట్టపాక రాజేందర్,నకిరా కంటి రామచందర్ సహాయ కార్యదర్శి సదానందం ప్రచార కార్యదర్శి కోశాధికారి భానోత్ దేవేందర్,గజ్జల మౌనిక జిల్లా మహిళా కన్వీనర్,గజ్జల నవీన్ సోషల్ మీడియా కన్వీనర్,జిల్లా కమిటీ సభ్యులు బానోతు లక్ష్మణ్ తాటికాయల పద్మ వేల్పుల రవి,రాంబాబు ఉస్మాన్, వెంకటమ్మ,పద్మ,కుమ్మరి రాజు,రాజసాగర్,వివిధ గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అమృత్ స్కీంలో పైప్‌లైన్ పనులకు శ్రీకారం

## 76 లక్షల రూపాయలతో బాలాజీ టౌన్ షిప్‌లో అభివృద్ధి పనులు





షాద్‌నగర్, ఆగస్టు 29 (ప్రజా గొంతుక):షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్‌లో అమృత్ స్కీంలో భాగంగా రూ.76 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్‌లైన్ పనులకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "బాలాజీ టౌన్ షిప్‌లో విద్యుత్, డ్రైనేజ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాను. అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తాను" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, శివ శంకర్ గౌడ్, కొప్పునూరి ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, మురళీమోహన్ (అప్పి), జే జయప్రకాష్, మాధవులు, కరుణాకర్, రవితేజ, దిలీప్, నల్లమోని శ్రీధర్, శంకర్, రాజిరెడ్డి, మండవ మురళీధర్ రావు, శ్రీనివాస్, బాలు నాయక్, రాజు, శ్రీకాంత్, రవి, కాలనీ వాసులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, ఏఈలు సాయి కిరణ్, శ్రీకాంత్ తదితరులు కూడా హాజరయ్యారు.

# ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు 30లోపు తెలియజేయాలి



రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక):స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయితీల వారీగా సిద్ధం చేసిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

జిల్లా స్థాయిలో శుక్రవారం జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ 2025 జూలై 1 నాటికి అందుబాటులో ఉన్న అసెంబ్లీ ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకొని గ్రామ పంచాయితీ, వార్డు వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేశామని తెలిపారు.

తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. పోలింగ్ బూత్‌ల జాబితాలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 31న జిల్లా పంచాయితీ అధికారులు అన్ని అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 2న తుది ఫోటో ఓటర్ల జాబితాను గ్రామ పంచాయితీలలో విడుదల చేస్తామని చెప్పారు. పార్టీల సూచనలుసమావేశంలో పార్టీల ప్రతినిధులుకొన్ని తాండాల్లో పోలింగ్ బూత్‌లు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని,కొత్తూరు పరిశ్రమల్లో పనిచేసే వారికి దగ్గరలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న వారు,డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిష్టన్రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య, టిడిపి నాయకులు రామేశ్వరరావు, ఎంఐఎం నాయకులు తౌసిఫ్ మొహమ్మద్, ఇతర నాయకులు బి. సుధాకర్రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, నిట్టు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కుంకుమ పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి : మంచిర్యాల్, ఆగస్టు 29.మంచిర్యాలజిల్లాకేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించేందుకు భక్తులు, మహిళలు తరలి వచ్చారు. వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణ లో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు ఆడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ ఛైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రేమాను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో 3000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సంస్థ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో రిషిత డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీజేపీ నేత అందే బాబయ్య



షాద్‌నగర్, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక):షాద్‌నగర్ పట్టణంలోని అందే బాబయ్య కాంప్లెక్స్‌లో రిషిత డెంటల్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నాయకుడు అందే బాబయ్య, బీజేపీ కొందుర్గ్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, విద్యార్థి సేన మండల అధ్యక్షుడు పరమేష్, సీనియర్ జర్నలిస్ట్ చెక్కల శ్రీశైలం పాల్గొన్నారు. డాక్టర్ సద్గుణ మాట్లాడుతూ "షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కొన్నేళ్లుగా కొత్తూరులో రిషిత డెంటల్ హాస్పిటల్ నిర్వహిస్తున్నాను. ఇప్పుడు మా కుటుంబ స్వంత భవనమైన అందే బాబయ్య కాంప్లెక్స్‌లో ఈ కొత్త ఆస్పత్రిని ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు. "యువత పట్టుదలతో స్ఫూర్తిదాయక విజయాలు సాధించాలి" %-% ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ

"పల్లెటూరి యువతి ఒకరు పట్టుదలతో డెంటల్ డాక్టర్‌గా ఎదిగి, తన గ్రామం, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయం" అని పేర్కొన్నారు. "గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి" %-% అందే బాబయ్య బీజేపీ సీనియర్ నేత అందే బాబయ్య మాట్లాడుతూలి"డాక్టర్ సద్గుణ కృషి, పట్టుదలతో ఈ స్థాయికి రావడం స్ఫూర్తిదాయకం. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు ఈ హాస్పిటల్ ఉపయోగపడుతుంది" అని అభిప్రాయపడ్డారు. పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చింతగూడ మాజీ సర్పంచ్ ఆగమయ్య, వాహబ్ ఖాన్, ముబారక్ అలీ, ఎల్లయ్య, సురేందర్ మోహన్ నాయక్, వెంకటరమణ, మంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు,డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ సద్గుణ, శివకృష్ణ దంపతులను అభినందించి, షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరమేష్, రాజు నాయక్, గణేష్ నాయక్ తదితరులు హాజరయ్యారు.






# శ్రీ వినాయక స్వామి పూజల్లో బీసీ కార్యదర్శి జి.విజయ్‌కుమార్

మన సాక్షి గొంతుక/షాద్ నగర్కొందుర్గు మండలం, రంగారెడ్డి జిల్లా:కొందుర్గు మండలంలోని చెక్కలోని కూడ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలి. పంటలు బాగా పండాలి. ప్రతి ఇంటా ఆనందం నిండాలి" అని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. పూజ అనంతరం గ్రామస్తులతో కలిసి భజన, ఆటపాటలు, కోలాటాల్లో విజయ్‌కుమార్ పాల్గొనడం విశేషం. పూజా కార్యక్రమంలో జి. జంగయ్య, జి. అర్జునయ్య, శీలం బాలరాజ్, జి. ఆంజనేయులు, జి. రాధాకృష్ణ, జి. శ్రీనివాస్, జి. రాజశేఖర్, శ్రీరామాంజనేయ భజన భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకోసమే నేనొచ్చాను..

## విభేదాలు పక్కన పెట్టి విజయానికి కృషి చేద్దాం”



కేశంపేట, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక):“నా గెలుపు కోసం మీరు రాత్రింబవళ్లు శ్రమించారు.. నన్ను గెలిపించేందుకు కంకణం కట్టుకొని పోరాడారు.. ఇప్పుడు మిమ్మల్ని గెలిపించే బాధ్యత నాది. ఏవైనా విభేదాలు పక్కన పెట్టి సమిష్టిగా కృషి చేసి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపిద్దాం” అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించేలా వ్యూహరచన చేసుకోవాలని సూచించారు.కార్యకర్తల శ్రమ వృథా కాదు. రాజకీయాలు శాశ్వతం కావు కానీ మన మధ్య స్నేహభావం, ఐక్యత ఎప్పటికీ నిలిచిపోతాయి. విభేదాలు పక్కన పెట్టి సమిష్టి కృషి చేస్తే గెలుపు మనదే అవుతుంది” అని శంకర్ స్పష్టం చేశారు.అలాగే, పార్టీ సూచించిన అభ్యర్థులను బలపరచి గెలిపించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని గుర్తు చేశారు. తాను ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు యాజమాన్యం ఆధ్వర్యంలో అన్నదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల బయర్ బయో సైన్స్ కంపెనీ యాజమాన్యం శుక్రవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు భక్తి,శ్రద్ధలతో లంబోధరుడుకి అర్చకులు సాయి శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సైట్ మెన్ కంట్రోలర్ డా. శైలేష్ శుక్ల, బ్రీడింగ్ నర్సరీ మేనేజర్ ఇంద్రవీర్ సింగ్, సైట్ సర్వీసెస్ మేనేజర్ నరేష్ పినిశెట్టి, లేబర్ కాంట్రాక్టర్ ధూళిపాల రవికుమార్ చౌదరి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సదానందం గౌడ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం

షాద్‌నగర్, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుక విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని రగిలించింది.కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. కమల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ చదరంగం క్రీడాకారుడు వానరసి జగన్ హాజరయ్యారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థులు చెస్, క్యారమ్స్, వాలీబాల్, కో–కో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో తమ ప్రతిభ చాటారు.తరువాత విజేతలకు ప్రిన్సిపాల్ కమల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు.చదరంగం కోచ్ జగన్ మాట్లాడుతూ, “చదరంగం కేవలం ఆట మాత్రమే కాదు. అది మానసిక సామర్థ్యాన్ని పెంచే మేధో వ్యాయామం. ప్రతి కదలికలో ముందుచూపు, సహనం, వ్యూహాత్మక ఆలోచన అవసరం. ఈ క్రీడ క్రమశిక్షణ, ఏకాగ్రత, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది” అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి కళాశాలకు కీర్తి తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కమల మాట్లాడుతూ “క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యం కూడా క్రీడల ద్వారా పెరుగుతుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డా. శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్‌గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవ రాయలు చెప్పిన.. చెయ్యేతి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి గలవోడా.. అనే వేములపల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కపొడుచుకుంటాయని అన్నారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారు. ఇక 2008లో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాష గా గుర్తించారు. హిందీ , బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ.. ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. మనం ప్రతి యేటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకొంటామని విధ్యార్థులకు చెప్పారు. తెలుగు బోధించే ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహేశ్వరం తహసిల్దార్ ని సన్మానించిన.. టి యాదేశ్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29: )రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలనికి నూతనంగా విచ్చేసిన మండల తహసీల్దార్ ని బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది..ఎమ్మార్వో తో మాట్లాడుతూ మండలం లో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని, బూ బారతి లో తప్పులను సవరించాలని కోరడం జరిగింది. దానికి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి తప్పకుండ సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది.. ఏ సమస్యలు ఉన్న మా ద్రుష్టి కి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్ , మండల అధ్యక్షులు యదేశ్ , నర్సింహా, కర్ణాకర్, శేఖర్, మల్లేష్, పాండు,మాధవ్,పాల్గొన్నారు..

## వర్షానికి చెదిరిపోయిన రహదారి రాకపోకలకు అంతరాయం

షాద్ నగర్. మన సాక్షి గొంతుకచౌదర్‌గూడ మండలం: ఇటీవల కురిసిన వర్షాలకారణంగాచేన్నారెడ్డిగూడచెగిరెడ్డిఘనపూర్‌రహదారి,జాకారంగుంజలపాడుఎల్కగూడెంపద్మారం రహదారి, లల్పాడు%తుమ్మలపల్లి, వేనికిర్యాల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గుంతల మయంగా మారిన రోడ్లపై వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారడంతో బస్సు సర్వీసులు నిలిపివేయబడ్డాయి. ఫలితంగా విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు






పడుతున్నారు.ఈ సమస్యపై ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తూ, “గడిచిన పది రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వెంటనే రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి” అని డిమాండ్ చేశారు.బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... “గుంతల కారణంగా ప్రమాదాలు తప్పవు. అధికారులు రహదారులు సరిచేస్తేనే మళ్లీ సర్వీసులు ప్రారంభిస్తాం” అని తెలిపారు.



## రాజమల్లును పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల్, ఆగస్టు 29.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్వాయి పేట గ్రామానికి చెందిన దుర్గం రాజమల్లును శుక్రవారం పరామర్శించారు. పిడుగుపాటు కారణంగా గాయపడిన ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి ఎంపీ ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు అధికారులను ఆదేశించారు.ఎంపీతో పాటు కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి సంపత్,దుర్గం వెంకటస్వామి, బోయిని నగేష్ దొర, దైయిత ప్రకాష్, గుర్రం సమ్మయ్య, పటేల్ బన్సీ నాయక్, పడాల మహేష్, కొండు వెంకటేష్, రాళ్ల బండి రామచంద్రు, పోలవేన రాజబాబు, రాళ్ల బండి వెంకటేష్, ఐటి పాముల రాజేష్ తదితరులు రాజమల్లును పరామర్శించారు.



## స్థానిక ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలిపించుకుందాం

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం,ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు చేస్తూ మండలంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు నెంబర్లతో సహా ప్రతిఒక్క స్థానంలో ఒక్కరే అభ్యర్థి నిలబడాలి ఆ నిలబడ్డ అభ్యర్థిని గెలిపించుకునే ప్రయత్నం చేయాలన్నారు...అలాగే ఓటర్ లిస్ట్ ల విషయమై నాన్ లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవో కి నివేదిక అందజేసి వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించే విధంగా చర్యలు తీసుకోమని చెప్పామన్నారు..అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క అభ్యర్థిని గెలిపించుని సబితా ఇంద్రారెడ్డి కి బహుమతిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిన్నగోల్కొండ పీఎస్ఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

### దవణాకర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మన సాక్షి గొంతుక:శంషాబాద్: చిన్నగోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఎస్ఎస్) చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు శంషాబాద్ మండల పరిధిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా దవణాకర్ గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, “దవణాకర్ గౌడ్ సేవా తత్వంతో, నాయకత్వ నైపుణ్యంతో ప్రజల్లో విశేషమైన గుర్తింపు తెచ్చుకున్నారు. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను” అన్నారు.జన్మదిన వేడుకల్లో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కకోడిగంటి చంద్ర రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తన్వీరాజ్ ముదిరాజు, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, కౌన్సిలర్లు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్లు దండు ఇస్తారి, జగన్ గౌడ్, యాదగిరి రెడ్డి, రాజగోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనిగొని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ ముదిరాజ్, విట్టల్ నాథ్ గౌడ్, జిల్లా ఆనంద్, నీల శ్రీధర్ గౌడ్ తదితరులు హాజరై చైర్మన్ దవణాకర్ గౌడ్‌ను అభినందించారు. ఆయన ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు.



## ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించిన మండల కాంగ్రెస్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలంలోని చిలుకూరు గ్రామంలో అకాల వర్షానికి ముంపుకు గురైన పంట పొలాలను మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ బృందం పరిశీలించారు.అదేవిధంగా అధిక వర్షాలు వచ్చినప్పుడు ప్రతిసారి చిలుకూరు గ్రామానికి తీవ్ర నష్టం జరుగుతుంది.దీనిని దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గ్రామం వైపు వరద రాకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్టు సూరంశెట్టి కిషోర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,నిడమానూరి వంశీ,చిలువేరు బుచ్చి రాములు అద్దంకి రవికుమార్,గ్రామ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.



## ఎంఎన్ఆర్ గార్డెన్లో 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, ఆగస్టు 2955వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవం ఎం.ఎన్.ఆర్ గార్డెన్స్ క్యాతన్ పల్లి ఎక్స్ రోడ్ లో ఆగస్టు31 ఆదివారం రోజున నిర్వహిస్తారని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తెలియజేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా రక్షణ బహుమతులు గెలుపొందిన వివిధ గనులకు, డిపార్ట్మెంట్ లకు రక్షణ బహుమతులను అందజేత కార్యక్రమం ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని, వీటిని అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆయా విభాగాలకు కేటాయించిన పనులను పూర్తి చేయాలని సూచించారు.అలాగే 49వ సింగరేణి వ్యాప్త సేఫ్టీ త్రై పార్టీ మీటింగ్ ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవం సాయంత్రం 6.00 గంటలకు జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఏజెంట్లు కుర్మ రాజేందర్, శ్రీధర్,జి.రవి కుమార్, ఏరియా రక్షణాధికారివిజయ్ కుమార్, డీజీఎం లు ఎస్. అనిల్ కుమార్, ఆనంద్ కుమార్, రవీందర్,హరి నారాయణ, సర్వే అధికారి నర్సింగరావు, క్వాలిటీ ఇంచార్జ్ కె. వెంకటేశ్వర్ రెడ్డి, రెస్క్యూ అధికారి రామ్మోహన్, ఆర్ అండ్ డి అధికారి అమర్నాథ్ రెడ్డి, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు.!






రంగారెడ్డి,ఆగస్టు 29మన సాక్షి గొంతుక)నిర్వీర్యమై పోతున్న మన తెలుగు భాషను బ్రతికించుకునె బాధ్యత,తెలుగు భాష వికాసానికి కృషి చేయవలసిన బాధ్యత భావిభారత పౌరులుగా విద్యార్థులకు ఉంది అని,విద్యార్థులు కూడా మంచి కవులు,కవయిత్రులు,రచయితలు కావాలని అందుకు ఉపాధ్యాయుల సహకారం,ప్రోత్సహం ఎంతగానో ఉంటుందని అన్నారు ప్రిన్సిపాల్ మాలతీ...తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు.మొదటగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్ప మాలాలంకరణ గావించి,దీప ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ఆరంభించారు.ఇందులో భాగంగా 8వ తరగతి,పదవ తరగతి విద్యార్థులు వారి యొక్క నృత్య సామర్థ్యాన్ని తెలుగు భాష ప్రాముఖ్యతలపై నృత్యాలు ప్రదర్శించడం జరిగింది.ముఖ్యంగా ఎనిమిదవ తరగతి శ్రావణి చిన్నారి సోదమ్మ వేషంతో అందరిని అలరించింది.తెలుగు భాష ఉపాధ్యాయులకు సోది చెప్పి హాస్యాన్ని పండించడం జరిగింది..చిన్నారి నికిత పద్యాల పోటీలలో పాల్గొని బహుమతిని పొందడమే కాకుండా తన చెప్పిన పద్యాలను అనర్గళంగా అందరి ముందు వినిపించింది..అనంతరం తెలుగు భాషాపాధ్యాయురాలు శ్రీమతి స్వప్న తెలుగు భాషలో ఉండే సామెతలు,నుడికారాలు,జాతీయాలు వాటి ప్రాముఖ్యతను గురించి తెలుగు భాషా సౌందర్యం గురించి వివరించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు కొన్ని పొడుపు కథలు వినిపించడం జరిగింది.నన్నయ తిక్కన కాలంనాటి గ్రాంథిక భాష పామరులకు చేరువగా లేదని వ్యవహారిక భాషా ఉద్యమానికి అడుగుడినటువంటి వారు మన గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారు అని,వారిని ఈ సందర్భంగా వారి గొప్పతనాన్ని,వారు చేసిన కృషిని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీ మాలతి మాట్లాడుతూ,,,విద్యార్థులు చక్కగా తెలుగులో రాయడం చదవడం ఉచ్చరించడం నేర్చుకుంటే విద్యార్థుల యొక్క వ్యక్తి వికాసమే కాదు వ్యక్తిత్వ వికాసం కూడా తెలుగు భాష ద్వారా పెంపొందించవచ్చని సూచించారు.అనంతరం తెలుగు అధ్యాపకురాలు,పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.ప్రణీత చక్కటి పద్యాలలో అదేవిధంగా కవితలలో గిడుగు రామ్మూర్తి గారి గొప్పతనం తెలుగు భాషకు ఆయన చేసిన కృషిని గురించి చెప్పడం జరిగింది.తెలుగు భాష దినోత్సవ ప్రాముఖ్యత చిన్నారులకు వివరించారు.మన తెలుగు భాషను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలుగు భాష ప్రాచీన భాష అని వివరించారు.వ్యవహారిక తెలుగు భాషను గ్రాంథికం నుంచి వేరు చేసింది గిడుగు వెంకట రామ్మూర్తి అని తెలిపారు.అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు,గిడుగు వెంకట రామ్మూర్తి వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి..తెలుగు భాష ఉపాధ్యాయులు అయిన ప్రణీత స్వప్న భాగ్యలక్ష్మి టీచర్లను అభినందించి వారి ప్రోత్సాహంతో విద్యార్థులందరూ కూడా ఇంకా ఎన్నో కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.తెలుగు భాష గొప్పతనం గురించి తెలుగు భాష లిపి గురించి భాషా సాహిత్యం వికాసం గురించి శ్రీమతి భాగ్యలక్ష్మి అద్భుతంగా ప్రసంగించి,తెలుగు భాషా వికాసానికి కృషి చేయాలని సూచించారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన వక్తృత్వ పోటీలు పద్యాలు కథల పోటీలు నిర్వహించడం జరిగింది.అందులో గెలుపొందినటువంటి విద్యార్థులకు చక్కటి బహుమానాలు అందజేశారు.విద్యార్థినులు ఆట పాటలతో సందడి చేశారు.ఉపన్యాసం అనంతరం పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు...

## జాతీయ ఐక్యత జాగృతి ప్రధాన లక్ష్యం ఇంకా పని చేస్తున్నాం.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపాలిటీలో.. గంగాపురం కిషన్ రెడ్డి మాట్లాడుతూ...విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వరుసలో ఉన్నాయని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి బాలుర వసతి గృహం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి హాజరై వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు తమదైన ముద్రను వేస్తున్నాయన్నారు.మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో, ఏ సంస్థలో పనిచేస్తున్న జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలను అందిస్తుందని ఇటువంటి సదుపాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , విద్యాపీఠం యొక్క తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి , విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా , క్షేత్ర సేవ ప్రముఖు విద్వాన్ రెడ్డి , చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి , కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు , కొండ కళ్యాణ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సంగ్ పరివార్ నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక ఆరోగ్యానికి తోడ్పడడమే కాకుండా, క్రమశిక్షణ, పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తుందని తెలియజేశారు. మేజర్ ధ్యాన్చంద్ భారతదేశానికి కిర్ల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## అరోరా లీగల్ కాలేజీలో గణపతి పూజ వేడుకలు

బండ్లగూడ, ఆగస్టు 29(మన సాక్షి గొంతుక)అరోరా లీగల్ కాలేజీలో గణపతి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ వేడుకలో టీ ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా% “చదువుతో పాటు దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం లా విద్యార్థుల ప్రధాన బాధ్యత. సమ సమాజ నిర్మాణంలో అందరూ ఒకటే అనే విషయాన్ని సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందకరమైన విషయం” అని అన్నారు.కార్యక్రమంలో రమేష్ గౌడ్, కర్ణాకర్, శివతేజ, అరుణ్ కుమార్, ప్రేమ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లివింగ్ హెూప్ మినిస్ట్రీ బంజారా చర్చి
# ప్రారంభోత్సవం కార్యక్రమం






మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ మండలం తిమ్మాయపాలెం గ్రామంలో లివింగ్ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు వేల్పుల రాజేష్ మరియు రవికుమార్ ఆధ్వర్యంలో లివింగ్ హెూప్ బంజారా చర్చ్ ప్రారంభోత్సవం దేవుని మహిమ కరముగా జరిగినందుకు దేవాతి దేవునికే సమస్త మహిమ కలుగునుగాక.పాస్టర్ జాటావత్ చందునాయక్, తిమ్మాయ పాలెం చర్చ్ సంఘ సభ్యులు జాటావత్ రాత్య నాయక్, మూడవత్ సోమ్లా నాయక్ జాటావత్ చందు నాయక్ రమేష్ నాయక్ మంగతి నాయక్ సైదా, జాటావత్ హరినాయక గ్రామ పెద్దలు సేవరీ మరియు బుజ్జి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వ శాంతి స్కూల్లో
# తెలుగు భాషా దినోత్సవంకోరుట్ల



పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం హై స్కూల్లో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మాట్లాడుతూ వ్యావహారిక తెలుగు భాషకోసం ఉద్యమించి, తెలుగును అందరికీ దగ్గరచేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి(ఆగష్టు 29) సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని మన మాతృ భాష తల్లి లాంటిదని తల్లిని మరువకూడదు తెలుగు భాషను మరువకూడదని అన్నారు. తెలుగు ఆచార్యులు కలకుంట్ల నితిన్ కుమార్ విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగుభాషను కేవలం పండితులే కాకుండా సామాన్య ప్రజలకుకూడా దగ్గరయ్యేలా గిడుగు రామమూర్తి పంతులు కృషి చేశారని తెలిపారు. ఇతర భాషలను నేర్చుకుంటూనే తెలుగుభాష మీద కూడా పట్టు సాధించాలని విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు . తెలుగు భాష గొప్పతనంగురించి 5వ తరగతి విద్యార్థిని శ్రేయాంశి చక్కగా వివరించి అందరి అభినందనలు పొందింది.ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగును బోధించే పూర్వ ప్రాథమిక, ప్రాథమిక ఆచార్యులు, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విశ్వ సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా మసురం
# రాజేంద్ర ప్రసాద్ నియామకం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:విశ్వ సాహితి కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడిగా కవి,ప్రముఖ చిత్రకారులు మసురం రాజేంద్ర ప్రసాద్ ను నియామించామని కళావేదిక చైర్మన్ కె.రమావతి శుక్రవారం పంపిన నియామకపత్రంలో పేర్కొన్నారు.ఒక ఆశయంతో సాహిత్యాభిలాషతో నిరంతర సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలని తలంపుతో విశ్వ సాహితి కళావేదిక ప్రారంబించామని జనగామ జిల్లాకు అధ్యక్షుడిగా రాజేంద్ర ప్రసాద్ ను నియమించామని తెలిపారు.సాహిత్య,సాంస్కృతిక,సమాజసేవ కార్యక్రమాల్లో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ రమావతి తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ రమావతికి కృతజ్ఞతలు తెలిపారు.రాజేంద్రప్రసాద్ నియామకం పట్ల జనగామ జిల్లా కవులు,కళాకారులు, కళా సాహితి సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి.కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు జి.కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనరసింహాచారి,కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరా చారి,తెరసం జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి, శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్,పొట్టబత్తిని భాస్కర్,డాక్టర్ వేముల సదానందం,జెఎస్.కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్,తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,కవులు మాన్యపు భుజేందర్,అంకాల సోమయ్య,మ్యూజిక్ ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

# మూడవరోజు గంగమ్మ ఒడికి
# గణపతి.. భక్తుల కంటతడి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 29 హైదరాబాద్ కూకట్ పల్లి ప్రాంతంలో గల ఐడియల్ చెరువులో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు సందడి నెలకొంది. కూకట్ పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భక్తులు తమ నివాసాలు వీధుల్లో ప్రతిష్టించిన చిన్న విగ్రహాలను ఐడియల్ చెరువు వద్దకు తీసుకువచ్చి నిమజ్జనం చేశారు. గుండె నిండా భక్తితో మళ్ళీ రావయ్య గణపయ్య అంటూ సాగనంపుతున్నారు. గంగమ్మ ఒడికి గణపయ్య నిమజ్జనం చేస్తున్న సమయంలో భక్తుల భావోద్వేగం కంటతడి పలువురు భక్తులలో కనిపించింది. పిల్లలు ససే మీరా గణపతి నిమజ్జనం చేయొద్దంటూ మారం చేయడం కనిపించింది. సూరారం కట్ట మైసమ్మ చెరువు ట్యాంక్ బండ్ సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ వద్దా భక్తుల కోలా హెూలం నెలకొంది. నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద జిహెచ్ఎంసి ప్రత్యేక ఏర్పాటు చేసింది ఇక్కడికి భక్తులు స్థానికులు భారీగా రాకపోకలు సాగించారు లైటింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా ఉన్నాయని స్థానికులు మీడియాతో చెప్పారు. నిమజ్జనానికి కావాల్సిన క్రేన్లు లైటింగ్ సదుపాయం ప్రత్యేక భారీ కేడ్లు ఏర్పాట్లపై జిహెచ్ఎంసి ప్రత్యేక శ్రద్ధ చూపించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేసింది.



## అందెల నివాసానికి కేంద్ర
# మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి

(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో..కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా... రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో
## ఇంటర్ ప్రవేశాలు.. దరఖాస్తుల ఆహ్వానం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు, ఇంటర్ ప్రవేశాలు 2025-26 విద్యా సంవత్సరానికి కొంత ఖాళీగా ఉండడంతో పాఠశాల విద్యాశాఖ నిర్ణయించిందని అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తరగతుల వారీగా ఆరవ తరగతిలో ఒకటి, పదవ తరగతిలో ఐదు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 28 సీట్లు, బైపిసిలో 28 సీట్లు, ఎంఈసీలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ 30, బైపిసి 22, ఎంఈసి 36 సీట్ల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు ఆసక్తిగల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని వెంటనే స్పాట్ అడ్మిషన్లను పొందగలరని కోరారు.

## కాకా వెంకటస్వామి పేరుమీద హెల్త్ సెంటర్ కి
# కుర్చీలు పంపిణీ
## చేసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి:నస్పూర్, ఆగస్టు 29.మంచిర్యాల జిల్లా నస్పూర్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి అవసరమైన కుర్చీలు కాక వెంకటస్వామి పేరుమీద పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పంపిణీ చేశారు. అదేవిధంగా హాస్పిటల్‌లోని పరిస్థితులను గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే కలెక్టర్ తో మాట్లాడి వాటిని తొలగించడానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.
ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తానని, మెరుగైన ఆరోగ్య వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.



# మూగజీవాలకు
# పొంచి ఉన్న ముప్పు

( మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కోలాన్ గుడా గ్రామంలో.. ఒక కౌలుకు తీసుకొని రైతు వ్యవసాయం చేస్తున్న పొలంలో.. ట్రాన్స్ఫారం ఉండడం మరియు కరెంటు తీగలు కిందికి ఉండడంతో భయాందోళనలతో.. రైతు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు వేడుకోవడం జరుగుతుంది మరియు అక్కడ ఏవైతే ట్రాన్స్ఫారం మరియు ఆ కరెంటు స్తంభాలకు ఉన్న వైర్లు కిందికి అయితే ఉన్నాయో అవన్నీ తొలగించే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు లేనియెడల... పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతు తెలియజేయడం జరిగింది గ్రామస్తులు సైతం ఇలాంటివి తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు



## పంట నష్టంపై ఎంపీ
## వంశీకృష్ణ సానుభూతి వ్యక్తం
### బాధిత రైతులకు తక్షణ సాయం హామి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: జైపూర్, ఆగస్టు 29.జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో ఇటీవల భారీ వర్షాల కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి ఎంపీ వంశీకృష్ణ నష్టపోయిన ప్రాంతాలను సందర్శించారు.రైతుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఎంపీ వారికి తక్షణ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ తో సమన్వయంగా పని చేస్తూ, ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పంట నష్టంతో బాధపడుతున్న రైతుల పట్ల తన పూర్తి మద్దతు ఉంటుందని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.




## శ్రీనిధి పాఠశాలలో జాతీయ క్రీడా
# దినోత్సవం వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం ఆత్కూర్ గ్రామంలో గల శ్రీనిధి పాఠశాలలో ప్రముఖ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సభలో సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి.అంజన బాబు మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తి, భారతదేశానికి ఆయన చేసిన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు.పాఠశాల పి.డి కె.ప్రవీణ్ కుమార్ మరియు పి.ఈ.టి ఎస్.కె కరిష్మా క్రీడలు కలిగించే ఆరోగ్య ప్రాముఖ్యత,టీమ్ వర్క్,పట్టుదల వంటి విలువలను వివరంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిహెచ్ చందు,ఇంచార్జ్ ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు క్రీడా విలువలు, ఆరోగ్య పద్ధతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తిని తెలియజేయడం జరిగింది.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ
# పనులకు శంకుస్థాపన




మన// సాక్షి//గొంతుక// గోదావరిఖని//ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ పనులు ఎన్ టి పి సి ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కృష్ణనగర్, శ్రీనగర్ కాలనీ, మల్లాపూర్ ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో చేపట్టబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, సోషల్ మీడియా డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ:రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి%–%సంక్షేమాలను సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గంలో విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.రామగుండం నియోజకవర్గంలో ?300 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, త్రాగునీటి అభివృద్ధి పనులు చేపడుతున్నాం.రామగుండంలో 1%ఇ%800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.4,687 కొత్త తెల్ల రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయబడ్డాయి.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఇప్పటివరకు ?7.50 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.ప్రజా సంక్షేమం కాంగ్రెస్ సర్కార్ లక్ష్యంనిరుపేద కుటుంబాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందిస్తూ, ప్రజల జీవిత స్థాయిని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు బొంతల రాజేష్. మహంకాళి స్వామి. పెద్దెల్లి ప్రకాష్.వివిధ అధ్యక్షులు తదితరులు ఉన్నారు



# యల్.ఓ.సి చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం మిర్యాలగూడ నందునాగార్జునసాగర్ నియోజకవర్గం.గుర్రంపోడు మండలం,తెరాటి గూడెం గ్రామానికి చెందిన,జక్కల మోహనయ్య తండ్రి రాములు.నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్సీ దృషికి తీసుకురావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించటం జరిగింది. ఎల్ ఓ సి చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఈ సందర్భంగా ఎల్ ఓ సి నీ మంజూరు చేయించిన ఎమ్మెల్సీ ని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్సీ తో పాటు వెంకటయ్య,భాస్కర్ ఉన్నారు.

# సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ రావినూతల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు కేక్ కట్ చేసి సూర్య విక్రమాదిత్యకు శుభాకాంక్షలు తెలిపిన రావినూతల గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు.నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమా,గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బోనకల్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేసి ప్రమీల, జిల్లా కార్యదర్శి చిర్రా ఆదిలక్ష్మి, చేబ్రోలు పుల్లమ్మ,తాళ్లూరి సాయమ్మ,కుమారి,కర్ణమ్మ,రజక సంఘం రాష్ట్ర నాయకులు, తమ్మారపు బ్రహ్మాయ్య,వివిధ హోదాల్లో ఉన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి పర్యవేక్షణలో రోడ్లు నిర్మాణం





మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని //ఎఫ్సీఐ గేటు.డివిజన్ ( కొత్త 22వ డివిజన్) రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్న పర్యవేక్షణలో లో రోడ్డు నిర్మాణం కొరకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్ ఎఫ్ సి ఏ గేట్ ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కందుల సతీష్, కాంగ్రెస్ పార్టీ చిట్టి బోయిన రాజకుమార్. యాదవ్ ఎల్కలపల్లి రామగుండం కార్పొరేషన్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకర్, అధ్యక్షుడు మానాల ప్రభాకర్, రామగుండం కార్పోరేషన్ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మహమ్మద్ గౌస్, 14వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండ రాకేష్, మరియు మిట్టపల్లి నర్సయ్య,ముస్కె నర్సయ్య , మరియు డివిజన్ పెద్ద మనుషులు పాల్గొన్నారు..



# హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వినోబా నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా వినాయక చవితి సందర్భంగా శ్రీ గణేష్ యువ మిత్ర మండలి వినోబా నగర్ ఆధ్వర్యంలో, టిఆర్ఎస్ నాయకులు వ్యాల హరీష్ రెడ్డి నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. హరీష్ రెడ్డి ఆహ్వానం మేరకు 28వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రజలతో మమేకమై, వారందరిని సత్కరించి సేవా కార్యక్రమాలను ముందుండి నడిపించిన హరీష్ రెడ్డి పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తమ ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని హరీష్ రెడ్డి గారు తెలిపారు..

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం



(మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్, ప్రతినిధి, ఆగస్టు 29)మహమ్మదాబాద్ మండలం నంచర్ల ఎక్స్ రోడ్‌లోని శ్రీ అక్షర గ్రామర్ స్కూల్‌లో వినాయక చవితి సందర్భంగా గణేశ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలకు మరింత వన్నె తెచ్చారు.ఉత్సవాలు ప్రారంభమైన సందర్భంలో శ్రీ గణేశ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు వేద మంత్రోచ్చారణలు, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణపతి గాథలు, వినాయక చవితి పండుగ యొక్క సాంప్రదాయ, సాంస్కృతిక ప్రాముఖ్యతలను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వారి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఉత్సవాల ముగింపు సందర్భంగా, విద్యార్థులు శ్రీ గణేశ విగ్రహాన్ని ఊరేగింపుగా భక్తి గీతాలు, సాంప్రదాయ నృత్యాల మధ్య నిమజ్జనం చేశారు. ఈ ఊరేగింపు ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను సమన్వయం చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది.స్కూల్ ప్రిన్సిపాల్ ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి ఉత్సవాలు విద్యార్థుల్లో దైవభక్తి, ఐక్యత, మరియు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందిస్తాయని అన్నారు. వినాయక చవితి వంటి పండుగలు సాంస్కృతిక విలువలను, సామాజిక సమైక్యతను ప్రోత్సహిస్తాయని, విద్యార్థులు ఈ సందర్భంగా నేర్చుకున్న విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సువర్ణ, ప్రవళిక, రాధ, కృష్ణమ్మ, మనిషా, షాజిదా బేగం, అస్మిత, నాగలక్ష్మి, కవిత, అర్చన, చెన్నమ్మ, సంతోష్ రెడ్డి, తిరుమలయ్య, సత్తయ్య, తల్లిదండ్రులైన శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, రాధ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా, భక్తిపూరిత వాతావరణంలో ముగిసింది.

# నంచర్లలో గణేశ్ మండపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం



(మన సాక్షి గొంతుక, మహమ్మదాబాద్ ఆగస్టు 29 (ప్రతినిధి): మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో గణేశ్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలోని రెండు ఊర్ల గడ్డ కాలనీలో ఎస్సీ గల్లీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ వాతావరణంతో కళకళలాడిన మండపం పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ దాతలు బ్యాగరి నరేష్, కృష్ణవేణి శ్రీశైలం అన్నదాతలుగా ముందుకు వచ్చారు. వారి ఉదారతతో ఏర్పాటైన ఈ కార్యక్రమం ద్వారా సుమారు వందల మంది భక్తులకు, గ్రామస్తులకు రుచికరమైన అన్నప్రసాదం పంపిణీ చేయబడింది. దాతలు తమ సొంత ఖర్చులతో భోజనాలు సిద్ధం చేయించి, భక్తి శ్రద్ధలతో పంచిపెట్టారు. “గణేశ్ ఉత్సవాల సందర్భంగా అన్నదానం చేయడం మా భాగ్యం. ఇది మా సమాజ సేవలో భాగం” అని దాతలు బ్యాగరి నరేష్, కృష్ణవేణి శ్రీశైలం తెలిపారు.గణేశ్ మండపం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సర్వత్రా భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. మండపంలో గణేశ్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, ఆరతులు నిర్వహించిన అనంతరం అన్నదానం ప్రారంభమైంది. భక్తులు క్యూలలో నిలబడి ప్రసాదాన్ని స్వీకరిస్తూ, గణేశుని కృపకు ప్రార్థనలు చేశారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, ముఖ్యంగా ఎస్సీ సమాజానికి చెందినవారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవ నిర్వాహకులు బ్యాకరి వెంకటేష్, దస్తయ్య వెంకటయ్య, మల్లేష్, బుచ్చయ్య, గణేష్, రాజు, కాంత్ తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొన్నారు. వారు మండపం ఏర్పాటు నుంచి అన్నదానం పంపిణీ వరకు అన్ని ఏర్పాట్లు చేశారు. “మా గ్రామంలో గణేశ్ ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటాం. ఈ సంవత్సరం అన్నదానం కార్యక్రమం మరింత ప్రత్యేకంగా ఉంది” అని నిర్వాహకులు తెలిపారు.గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గణేశ్ సేవలో నిమగ్నమై, ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్కార్యంగా అభినందించారు. “ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి. దాతలు, నిర్వాహకులకు మా ధన్యవాదాలు” అని ఒక గ్రామస్తుడు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు రేపు కూడా కొనసాగనున్నాయి, మరిన్ని భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా నంచర్ల గ్రామంలో భక్తి, సేవా తత్పరతలు మరోసారి ప్రకాశవంతమయ్యాయి. గణేశ్ ఉత్సవాలు గ్రామ ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచుతూ, సాంప్రదాయాలను కాపాడుతున్నాయి.

# పుస్తక పఠనమే విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు రహదారి ఐఏ హెచ్ వి ప్రతినిధులు



తిరుమలాయపాలెం ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక )తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హ్యూమన్ వాల్యూస్ సంస్థ వాళ్ళు 40,000 విలువగల గ్రంథాలయ పుస్తకాలను పాఠశాలకు వితరణ చేయడం జరిగింది ఈ పాఠశాలలో పనిచేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా వారు ఈ తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హ్యూమన్ వాల్యూస్ వారిని రిక్వెస్ట్ చేయడం, వారు వెంటనే స్పందించి తాము ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, దీనిలో భాగంగానే శుక్రవారం 29 ఆగస్టు 2025 నాడు ఉన్నత పాఠశాలకు విచ్చేసి 40,000 విలువగల గ్రంథాల పుస్తకాలను వితరణ చేయడం, దీనితోపాటు ఒక పదివేల రూపాయల విలువైన బీరువాని కూడా ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి హెచ్ ఎం విజయ కుమారి అధ్యక్షత వహించగా,ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ సంస్థ ప్రతినిధి శ్రీ చైతన్య కిషోర్ మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు పండిట్ రవిశంకర్ గారి స్ఫూర్తితో, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా పెంపొందించుకొని, పుస్తక పఠనము ద్వారానే విజ్ఞానానికి దారులు వేసుకోవాలని, తద్వారా చక్కని చదువుతో బంగారు భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,



తాము అడగగానే వెంటనే స్పందించి 40 వేల రూపాయల విలువగల పుస్తకాలను, ఒక పెద్ద పుస్తకాల బీరువా వితరణ చేసినందుకు గాను ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ సంస్థను వాటి ప్రతిదులైన చైతన్య కిషోర్ వెంకటేశ్వరరావు మహేష్ ను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నరేందర్, ఏవి నాగేశ్వరరావు, విజయలక్ష్మి, శోభన, కృష్ణ కళ, గోపమ్మ, శేషఫని, శ్రీదేవి, శ్యామ్ కుమార్, హమీద్, హనుమంతు, కట్టా శ్రీనివాసరావు, చంద్ర ప్రసాద్, రఘు బాబు, గంగా ప్రసాద్, జాన్ బి అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంస్థ ప్రకారం ఉన్నత పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు



## శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో
# గణపతి హోమం

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 29: –జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు, గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, ఆ వినాయకుని కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు. అనంతరం త్రిశక్తి మాతకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## అర్హత కలిగిన నిరుపేదలకు ఇందిరమ్మ
# ఇల్లు మంజూరు చేయాలి.

తిరుమలాయపాలెం ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక )రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లులు పథకం అర్హత కలిగిన నిరుపేదలకి మంజూరు చేయాలని ఈరోజు వెదలచెరువు గ్రామంలో నిరుపేదల ఇళ్ళను పరిశీలించటం జరిగింది అత్యంత దారుణంగా వారి పూరి గుడిసెలలో నివాస ఉంటున్నారు రేకులు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు ఇంటి చుట్టూ తేరలు కట్టుకొని కనీస సౌకర్యాలు లేకుండా కూడా ఆ ఇళ్లలో నివసిస్తున్నారు అర్హత కలిగిన వీరికి వెంటనే ప్రభుత్వం అధికారులు రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యంతో ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు తిరుమలాయపాలెం మండల మండల సిపిఎం కార్యదర్శి కొమ్ము శీను విజ్ఞప్తి చేశారు. వెధర్ల చెరువు గ్రామంలో కొద్ది మందికి ఇళ్లస్థలాలు మంజూర అయినప్పటికీ అర్హత కలిగిన వారిని లిస్టులో ఉన్నప్పటికీ వారికి మంజూరు చేయకపోవడం విచారించదగ్గ విషయమని అధికారులు వెంటనే స్పందించి వీ సర్వేలు చేసి అర్హత కలిగిన వాళ్ళందరికీ పిల్ల మంజూరు కి ఐదు లక్షల కేటాయించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ రోడ్లు లేకపోవడం వలన బురద రోడ్లలో నాలుగోలేక ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని సిసి రోడ్లు సైడ్ డ్రైన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ పర్యటనలో సిపిఎం పార్టీ మండల నాయకులు నేరుసుల వెంకటేష్ వెదుళ్ళ చెరువు గ్రామ శాఖ కార్యదర్శి పులకానీ వెంకట నరసయ్య పుట్టల గురవయ్య ఎడ్ల లక్ష్మి పులకాని రమేష్ వేగినాటి మంగతాయి కాంపాటి శ్రీదేవి ఉమేష్. బాలమ్మ కుంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభం అయినా
# గణేష్ ఉత్సవాలు...



ఖిల్లా ఘనపూర్ మండల్ ఆగస్టు 29మనసాక్షి గొంతుక :వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్ భరత్ నగర్ కాలనీ లో వెలిసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా 3వరోజు ఘనంగా జరిగింది కార్యక్రమం లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పవన్ కుమార్,గణేష్, రాం దత్త శ్రీరామ్ విగ్నేష్ రామకృష్ణ శ్రీనివాస్ గ్రామ పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 టెక్నికల్ అఫీషియల్ గా
# చేవెళ్ల యువతి శ్వేతా రెడ్డి ఎంపిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12 టెక్నికల్ అఫీషియల్ గా చిర్మని శ్వేతా సత్యశివారెడ్డి ఎంపికయ్యారు. చేవెళ్ల మండలంలోని చన్ వెల్లి గ్రామానికి చెందిన శ్వేతా సత్య శివారెడ్డి ప్రస్తుతం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాన్ బాస్కో పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో ఏకెఎఫ్ఐ నిర్వహించిన శిక్షణ శిబిరంలో తెలంగాణ తరఫున పాల్గొని అర్హత సాధించారు. ఇలా దేశ వ్యాప్తంగా నిర్వహించిన ప్రో కబడ్డీ లీగ్ పోటీల కోసం టెక్నికల్ అఫీషియల్ గా ఎంపికైన 44 మందిలో శ్వేతారెడ్డి ఒకరు. ఆనంతరం హైదరాబాద్‌లోని బాచుపల్లిలో కాసాని కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 20 వరకు సీజన్ 12 కోసం నిర్వహించిన టెక్నికల్ అధికారుల ఆన్లైన్, ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. భారతదేశంలో ఇటీవల ఆదరణ పొందుతున్న ప్రో కబడ్డీ సీజన్ 12 పోటీలు ఆగస్టు 29 నుండి అక్టోబర్ 23 వరకు వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీలో సాగనున్నాయి. అయితే జైపూర్ లోని ఇండియా హాల్ ఎస్ఎంఎస్ స్టేడియంలో సెప్టెంబర్ 12 నుండి 27 వరకు సాగే సీజన్ 12 ప్రో కబడ్డీ లీగ్ పోటీలకు టెక్నికల్ ఆఫీషియల్ గా శ్వేతారెడ్డి విధులను నిర్వహించనున్నారు. తనకు సహకరించి ప్రోత్సహించిన వారందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు.



## గణపతి నవరాత్రి ఉత్సవ
# సందర్భంగా కుంకుమ పూజ

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ హనుమాన్ టెంపుల్ ఆలయంలో గణపతి నవరాత్రి ఘనంగా శుక్రవారం రోజు కుంకుమ పూజ ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఆలయ పూజారి మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజకు హాజరైనారు కమిటీ అధ్యక్షులు కొమరవెల్లి లింగమూర్తి ప్రధాన కార్యదర్శి కొప్పుల రాజయ్య కోశాధికారి లక్ష్మయ్య ఆలయ కమిటీ సభ్యులకు తదులు పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు
# గణనాధునికి ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి శుక్రవారం యూత్ సభ్యులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా గణనాధునికి వినాయక చవితి వేడుకలు జరుపుకుంటామని యూత్ సభ్యులు తెలిపారు. భక్తి శ్రద్ధలతో భక్తి పాటలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. గణనాధుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆ గణనాధుని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి, యూత్ సభ్యులు సతీష్ రమేష్, ఆంజనేయులు, శ్రీకర్ గౌడ్ ,ప్రవీణ్ ,శంకర్, సాయి ,సృజయ్ గౌడ్, మహేందర్ శ్రీనివాస్ ,రాకేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది
# వ్యక్తి ఆత్మహత్య




మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 29. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏ జోన్ రామ్ నగర్ కు చెందిన చీపురు శెట్టి సతీష్ (40) శుక్రవారం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఏఎస్ఐ వెంకన్న తెలిపారు. 108 డ్రైవర్ గా పనిచేస్తున్న సతీష్ గతంలో వివాహం జరగగా భార్య వెంకటలక్ష్మి పుట్టింటికి వెళ్ళింది. మద్యానికి బానిసై సతీష్ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏ ఎస్సై వెంకన్న తెలిపారు.

# చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



తిరుమలాయపాలెం, ఆగస్టు 29 ( మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండల పరిధిలోని జూపెడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండ్లపల్లి సురేష్ (46) సుమారు నాలుగు గంటల సమయంలో చెరువులో చేపల వేటకు వెళ్లాడు. అయితే తన సొంత వల వేసే క్రమంలో నీటిలో చిక్కుకుని బయటపడలేక ప్రాణాలు కోల్పోయాడు. దారిలో వెళ్తున్న బాటసారులు చెరువు వద్ద పరిస్థితిని గమనించి అనుమానంతో వెంటనే సురేష్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని వెతికారు. అనంతరం గ్రామస్తులు కూడా శోధన చేపట్టగా చివరికి సురేష్ మృతదేహాన్ని చెరువులో కనుగొన్నారు. ఈ ఘటనతో గ్రామమంతా ఒక్కసారిగా



విషాదంలో మునిగిపోయింది. మృతదేహం బయటపడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడైన సురేష్ ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహంపై పంచనామా నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ హరీష్ సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన తెలుసుకున్న గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, వివిధ పార్టీల పెద్దలు, అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ఏకంగా ప్రతి ఒక్కరూ సురేష్ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. సురేష్ మృతితో జూపెడ గ్రామం అంతా దుఃఖ వాతావరణంలో మునిగిపోయింది.



# ఓటర్ల జాబితాలో తప్పుల తడక

మన సాక్షి గొంతుకరంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో ఓటర్ల జాబితాలో భారీ తప్పిదాలు చోటుచేసుకున్నాయి. దీనిపై కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీడీఓ, ఎం ఆర్ ఓ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మాజీ వార్డ్ మెంబర్ పేరును సంబంధంలేని వార్డులో చేర్చడం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి ఓటు ఒక వార్డులో, తల్లి మరో వార్డులో, కొడుకు, కూతురు వేరువేరు వార్డుల్లో ఉండటం ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలకు నిదర్శనం. దీని వెనుక ఎవరు ఉన్నారో అధికారులు విచారణ చేయాలి. వెంటనే సవరించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో కోర్టుకు వెళ్లడానికి సిద్ధం” అని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో, మండలంలో నాయకులు తమ తమ ప్రాంతాల్లోని ఓటర్ల జాబితాను తప్పక పరిశీలించాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి డిప్యూటీ సర్పంచ్ నర్సింలు గౌడ్, వార్డ్ మెంబర్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు మైనెద్దిన్, సలీం, ప్రవీణ్, నగేశ్, బాలరాజ్, పెరుమాల్ రెడ్డి, ఉప్పరి సత్యం పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



మన సాక్షి గొంతుక మహమ్మదాబాద్,ఆగస్టు 29 (ప్రతినిధి):మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని వినాయక మండపం వద్ద శుక్రవారం భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తిపూర్వకంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని మణికొండ భీమయ్య గౌడ్ దంపతులు శ్రద్ధా భక్తులతో నిర్వహించగా,కార్యక్రమ విజయవంతానికి వినాయక మండప నిర్వాహకులు దినేష్, నితిన్, ప్రేమ్, వేణు, సుధీర్, శీను ముఖ్యపాత్ర వహించారు. గ్రామంలోని వారందరూ కలసికట్టుగా పాల్గొనడంతో ఉత్సవ వాతావరణం నెలకొంది. భక్తి, సేవ, సామాజిక ఐక్యత కలిసిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.